ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 22 మార్చి , 2026 | పేజీలు : 05

## నేడే డిసిసి ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలోని పాత వివేరా హోటల్‌లో నేడు డీసీసీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథులుగా రానున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు బీర్ల అయిలయ్య పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యుల యొక్క నియామకం అయిన తర్వాత ప్రమాణ స్వీకార పదవి బాధ్యతల కార్యక్రమాన్ని పాత హోటల్ వివేరాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా బీర్ల అయిలయ్య కోరారు.

# డిండి ప్రాజెక్టు నిర్మాణంలో వివక్ష చూపొద్దు

### ఏదుల రిజర్వాయర్ నుంచి సమాన ఎత్తుతో నీరు ఇవ్వాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్

### ప్రాజెక్టులో జరుగుతున్న అన్యాయంపై ఏప్రిల్ 1,2 తేదీలలో ఎస్ఎల్‌బిసి టన్నల్,ఏదుల రిజర్వాయర్ సందర్శన,5న నల్లగొండ జిల్లా కేంద్రంలో సదస్సు

### పంట పొలాలు ఎండిపోతున్న రైతులను ఆదుకోవాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**ప్రజాపక్షం/నల్లగొండ :** ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి , పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులకు ఎలాంటి వివక్ష లేకుండా ఒకే లెవెల్ తో నీటిని సరఫరా చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దూమ్ భవన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి పల్లా వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.దేవరకొండ,మునుగోడు నియోజకవర్గాల్లోని ఫ్లోరైడ్,కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న పాలమూరురంగారెడ్డి (వట్టెం) ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుంచి 436 మీటర్ల ఎత్తు నుంచే నీటిని తరలించే అవకాశం కల్పిస్తుండగా డిండి కాలువకు మాత్రం 440 మీటర్ల ఎత్తు నుంచి మాత్రమే నీటిని తీసుకునేలా నిబంధనలు విధించడం వలన నల్లగొండ జిల్లాపై జరుగుతున్న అన్యాయమని పేర్కొన్నారు.డిండి ప్రాజెక్టు విషయంలో నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ,కొంతమంది ఇంజనీర్లు అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వాయర్‌లో నీటి మట్టం 440 మీటర్ల నుంచి 436.70 మీటర్లకు తగ్గిన తర్వాత 1,500 క్యూసెక్కుల నీరు కూడా కేవలం 56 రోజులపాటు మాత్రమే డిండి కాలువకు అందే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు.దీని వల్ల ప్రభుత్వం నిర్ణయించిన 30 టీఎంసీల నీటికి బదులుగా కేవలం 7 టీఎంసీల నీరు మాత్రమే నల్లగొండ జిల్లాకు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితి కొనసాగితే మునుగోడు,దేవరకొండ ప్రాంతాల్లో సాగునీరు,తాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశముందని పెర్కోన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 1,2 తేదీలలో ఎస్ఎల్‌బిసి టన్నల్, ఏదుల రిజర్వాయర్ ప్రాజెక్టులను సిపిఐ బృందం సందర్శించి,ఏప్రిల్ 5న నల్లగొండ జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు,రైతులు,ప్రజలు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జిల్లాలో పెరుగుతున్న ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోరు బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఎండిపోతున్న వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న రెండు పంటల రైతు భరోసాను ఒకేసారి విడుదల చేయాలని కోరారు.వ్యవసాయం చివరి దశలో ఉన్న రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా యాప్ విధానాన్ని రద్దు చేసి,పాత విధానంలో పారదర్శకంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి బొల్గురి నర్సింహా అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రవణ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉజ్జిని యాదగిరి రావు, పబ్బు వీరస్వామి,ఆర్.అంజచారి,బంటు వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం, రామలింగయ్య,టి.వెంకటేశ్వర్లు,తుమ్మ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



వివరాలు మెయిన్‌లో







వివరాలు లోపలి పేజీల్లో

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## ట్రాక్టర్ యూనియన్ల అరాచకం





**ప్రజపక్షం/శాలిగౌరారం :** మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో వ్యవసాయ బోరుబావుల దగ్గర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులకు గురైంది. ట్రాన్స్ ఫార్మర్ ను మరమ్మతులకు తీసుకెళ్లేందుకు రావాలని ట్రాక్టర్ యజమానులను రైతులు కోరగా వారు నిరాకరించారు. గత్యంతరం లేక రైతులు ఎడ్లబండిపై విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను తరలించారు. పది రోజులుగా విద్యుత్ లేక వరి పంట ఎండిపోతుందని వేడుకున్నా ట్రాక్టర్ యజమానులను రానీయకుండా, ట్రాక్టర్ యూనియన్ వారు అడ్డుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ట్రాక్టర్ యూనియన్ వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని రైతులు తెలిపారు.

## తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సైదులునాయుడు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ డిజిటల్ కేబుల్ టీవీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని వరంగల్‌లోని కార్యాలయంలో శనివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పబ్లిక్ టీవీ ఛానెల్ ఛైర్మన్ పొలిశెట్టి సైదులునాయుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎన్ఎస్ఆర్ టీవీ ఫౌండర్, సీఈవో రాచర్ల గోపి మాట్లాడుతూ 2026వరకు పొలిశెట్టి సైదులునాయుడు పదవిలో కొనసాగుతారని అన్నారు. కేబుల్ ఛానెల్ వ్యవస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విగ్నేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.12 వేల ఆత్మీయ భరోసా ఇవ్వాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ.12 వేలు వెంటనే అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు. శనివారం నకిరేకల్‌లో నిర్వహించిన వ్యవసాయ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి 40 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం కేటాయించకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన 60 శాతం నిధులు కూడా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి సాకుట్ల నరసింహ,ప్రజా సంఘాల నాయకులు మర్రి వెంకటయ్య,ఒంటెపాక కృష్ణ,ఏర్పుల రాజేశ్వర్,లక్ష్మమ్మ, యాదమ్మ,ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** క్రైస్తవ మార్గం శాంతిని బోధిస్తుందని డబ్ల్యూసిఎం ఫౌండర్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్,పాస్టర్ కిరణ్ పాల్ అన్నారు.పట్టణంలోని టిఎన్‌జిఓ భవన్‌లో సియాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టియన్ యూత్ రిట్రీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.యువత భక్తి భావంతో ప్రేమ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని కోరారు. సియాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరాధన, పాటలు ఉత్సాహాన్ని నింపాయి.అనంతరం కిరణ్ పాల్ ను సియాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సియాన్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,సభ్యులు వడ్డే జాకబ్ రోషన్,టి.ప్రవీణ్ కుమార్,జర్నలిస్టు ప్రేమ్ సింగ్,సాగర్ జాన్,సుమన్ రమన్,అఖిల్,నోయెల్, శ్రీకాంత్,సల్మాన్ రాజ్,స్టీఫన్ పాల్,సంపత్,గోపి, జాన్,జయరాజ్,జైసన్,పాస్టర్ జీవన్,మోసెస్, సియాన్ వుమెన్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు మెచ్చే విధంగా పాలనను అందిస్తాం



**ప్రజాపక్షం/చండూరు:** ప్రజలు మెచ్చే విధంగా పాలనను అందించినప్పుడే ప్రజా ప్రతినిధులకు గౌరవం పెరుగుతుందని చండూరు మున్సిపాలిటీ ఛైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం మున్సిపాలిటీ ఛైర్మన్ కోడి శ్రీనివాసులు కౌన్సిలర్లతో కలిసి ప్రధాన రోడ్డు వెంబడి ఉన్న షాపులను , పార్కులను, చెత్త డంపింగ్ యార్డు , నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీలో ప్రధాన మెయిన్ రోడ్డు పనులు పూర్తయినందున రోడ్డుకు ఇరువైపుల ఉన్న షాపుల ముందు మెట్లు, ర్యాంపులు ఒక ఫీటు లోపలికి వచ్చే విధంగా కట్టుకోవాలని షాపు యాజమానులకు తెలియజేశారు. చండూరు మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుతూ సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రజల వద్దకే వెళ్లి పరిసరాలను ఎవరికివారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మున్సిపాలిటీలోని నర్సరీ మొక్కలను పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. డంపింగ్ యార్డును పరిశీలించి ఎప్పటికప్పుడు అక్కరకురాని చెత్తను కాల్చివేయాలని అన్నారు. అంబేద్కర్ పార్కు, నేతాజీ పార్కును సందర్శించి మునుగోడు రోడ్డులో ఉన్న నేతాజీ పార్కును పట్టణ ప్రజలు వాకింగ్ చేయడానికి ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సిలర్లు కోడి సుష్మావెంకన్న, బుషిపాక వాసు, కటకం రమేష్ , కాంగ్రెస్ నాయకులు కల్లెట్ల మారయ్య, ఐతరాజు మల్లేశం , బోడ వెంకటేశం , సరికొండ వెంకన్న, బోడ విజయ్ పాల్గొన్నారు.

## వీరేశంకు విద్యుత్ బిసి సంఘం అభినందనలు, సన్మానం





**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఎమ్మెల్యే వేముల వీరేశం తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్‌గా ఎన్నికైన సందర్భంగా శనివారం నల్లగొండ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగోండ డివిజన్ సెక్రటరీ దామనూరు ఈశ్వర్,వర్కింగ్ ప్రెసిడెంట్ బాసాని సైదులు,సబ్ డివిజన్ లీడర్ బుచ్చిరాములు,సమ్మటి సైదులు,సమ్మటి వెంకన్న, గంగాధరి శ్రీను,కోడిదల శ్రీను,లక్ష్మినారాయణ,శివ,అశోక్, కృష్ణ,సాయి, నరేందర్ పాల్గొన్నారు

ముదిరాజ్ నాయకుల సన్మానం : వేముల వీరేశం రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్‌సిఎస్ జిల్లా ఛైర్మన్ కనుకు వెంకటనారాయణ ముదిరాజ్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాంబానేష్ ముదిరాజ్,మూసి మాజీ అధ్యక్షుడు సాదుల నరసయ్య ముదిరాజ్,నకిరేకల్ మండల అధ్యక్షుడు అంబటి చిరంజీవి ముదిరాజ్,కార్యదర్శి గంధసిరి రామకృష్ణ ముదిరాజ్, దాసరి బిక్షపతి ముదిరాజ్ పాల్గొన్నారు. కౌన్సిలర్ గాజుల సుకన్య ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్యే వీరేశం ను ఘనంగా సన్మానించారు.

## పేదలను, వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు




**ప్రజాపక్షం/భువనగిరి :** పేదలపైన, వ్యవసాయ కూలీల పైన అనేక భారాలను మోపుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించినారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కోత విధించి అనేక భారాలు మోపారని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి, కమిటి సభ్యులు జ్యోతి, దొడ్డి బిక్షపతి పాల్గొన్నారు.

## ఆర్‌కెఎస్ ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పించడంలో ఉచిత వైద్య శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆర్‌కెఎస్ ఫౌండేషన్ యాజమాన్యం,బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్,10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణమరాజు తెలిపారు.శనివారం నలగొండ పట్టణంలోని ప్రేరణ స్కూల్లో, హైదరాబాద్ మలకపేటలోని యశోద హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. శిబిరంలో నిపుణులైన వైద్యులు రోగులను పరీక్షించి సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి,బానోత్ రవి నాయక్,గంగరబోయిన వెంకన్న, ఐతరాజు జానయ్య,పుల్లెంల మహేష్, జ్యోతి, కృష్ణ,అశోక్ రెడ్డి,నామ ప్రకాష్,వెంకటాచారి, కందుల శ్రీను,ఉమాదేవి,అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## దళితుల పోరుగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెన్‌పహడ్:** ఎస్సీ వర్గీకరణ సాధన, మాదిగ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం మార్చి 30న హైద్రాబాద్‌లోని ఇందిరపార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన మహా నిరహారదీక్ష పోస్టరను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపూరి ఉపేందర్ మాట్లాడుతూ మాదిగ ఆత్మగౌరవం, ఆర్థిక విముక్తి కోసం దీక్షను చేపట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల ఆర్థికసాయం, ఎస్సీ కార్పోరేషన్‌కు 15వేల కోట్లు నిధులు కేటాయింపు, 25శాతం ఉచిత విద్య, భూ హక్కుల కల్పన వంటి ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్, కనుక జానయ్య, దుబ్బ రమేష్, కత్తి రవీందర్, చింత సైదులు, బురికొండ శ్రీను, నాగరాజు, మచ్చ నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

## ఇరాన్‌పై యుద్ధం అప్రజాస్వామికం



**ప్రజాపక్షం/మునగాల:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్త దాడులు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ముల్కలపల్లి రాములు, పందిరి నాగిరెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, సుంకర అజయ్‌కుమార్, సాయిగాయత్రి విద్యాలయ కరస్పాండెంట్ అర్వపల్లి శంకర్, రవి పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేయాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రజల ఆశీర్వాదంతో గెలిచి మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్‌గా పదవి చేపట్టిన కొయ్యాడ రజిని శ్రీనివాస్ గౌడ్ ఆ పదవికే వన్నె తేవాలని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఆకాంక్షించారు. పట్టణ కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో గౌడ యువజన సంఘంతో కలిసి శనివారం మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ ఎన్నికలలో జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలిచి ఒక రికార్డును నెలకొల్పినందుకు అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు తండ వెంకటేశం, కార్యదర్శి మక్తాల పోచయ్య గౌడ్, కోశాధికారి వెంకటేశం గౌడ్, మాజీ అధ్యక్షులు కండె యాదయ్య గౌడ్, చెరుకు బిక్షపతి గౌడ్, బండి యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రామన్నపేట :** కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన పగిళ్ల దుర్గమ్మ ఇటీవల కాలంలో పరమపదించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి భరోసా కల్పిస్తూ రూ.5000 ఆర్థిక సహాయం బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లి లింగస్వామి, మోటే శ్రీను, బాతురాజు దుర్గయ్య, దావులూరి బాలయ్య, రేపాక లింగస్వామి, మచ్చ మహేష్, మృత్యుంజయ్ పాల్గొన్నారు.





## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన దైద రవీందర్

**ప్రజాపక్షం/నకిరేకల్ :** రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్,మైనార్టీ నాయకుడు ఎండి యూసుఫ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి యూసుఫ్‌కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి,కట్టంగూర్ మండలం కార్యదర్శి మాధ లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/రామన్నపేట :** విద్యుత్ నూతన లైన్ ఏర్పాటు చేయడం కోసం రామన్నపేట మండలం తుమ్మలగూడెం సబ్ స్టేషన్ పరిధిలోగల తుమ్మల గూడం, నిధానపల్లి, భోగారం వ్యవసాయ విద్యుత్ సప్లై, లక్ష్మాపురం సబ్ స్టేషన్ పరిధిలోగల లక్ష్మాపురం, శోభనాద్రిపురం, నీర్నెంల గ్రామాలలో సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ వ్యవసాయ విద్యుత్ సప్లై, రామన్నపేట టౌన్‌లోనీ సుభాష్ సెంటర్ నుండి సిరిపురం వెళ్లే రోడ్ వరకు (కుడివైపున అనగా ప్రభుత్వ ఆసుపత్రి గోడవైపు నుండి సిరిపురం రోడ్ వరకు) సింగిల్ ఫేజ్ మరియు త్రీ ఫేజ్ సప్లై 22వ తేదీ ఆదివారము ఉదయం 11 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ నిలిపి వేశారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ శాఖ ఏఈ యం.కోటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** అర్హులయిన పేదలందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరికుంట తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ దీప్‌లాల్‌నాయక్ గౌరికుంట తండాకు మరో పది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయమని ఎంఎల్ఏకు విన్నపించారు. అనంతరం ఫకీర్‌పురం గ్రామ పంచాయతీ పరిధిలోని గుంటిమడుగు తండాలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. సర్పంచ్ జువ్వ నాగమణి సత్తయ్య ఎంఎల్ఏను, ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, మండల అభివృద్ధి ప్రదాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి పాల్గొన్నారు.



## లోపభూయిష్టమైన మోసపూరిత బడ్జెట్



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాకంటమైందని, లోప బూయిష్టమైందని అంకెల గారడి చేశారు తప్ప ప్రజలు మేలు చేసేలా బడ్జెట్ లేదని మాజీ రాజ్య సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను నిలువునా మోసం చేస్తూ రూపొందించిన బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్, ఫ్యూచర్ సిటిపేరుతో కమిషన్లు తీసుకునేందుకు ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. వ్యవసాయానికి పేద బడుగు, బలహీన వర్గాలతో పాటు యువత ఉపాది కల్పనకు ఎలాంటి నిధులు కేటాయించలేదని అన్నారు. ఆరు గ్యారెంటీలకు నిధులు లేకుండా చేసి ప్రజలను వంచించే బడ్జెట్‌ను కాంగ్రెస్ పార్టీ పెట్టిందన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాసగౌడ్ లు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బడ్జెట్ పేరుతో ప్రజలను మరోసారి మోసగించిందన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అదికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మరిచిందన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూర్ ఎస్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు తూడి నర్సింహరావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, బిఆర్ఎస్ నాయకులు శ్రావణ్ పాల్గొన్నారు.

## అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అనేక తప్పుడు హామీలు



**ప్రజాపక్షం/భువనగిరి :** అధికారంలోకి రావడానికి కోసమే కాంగ్రెస్ పార్టీ అనేక తప్పుడు హామీలు ఇచ్చారని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ అన్నారు. బడ్జెట్ పై యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి ఆ గ్యారెంటీలకు కానీ బీసీ, ఎస్సీలకు కానీ ప్రత్యేక సబ్ ప్లాన్లు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి ఈరోజు ఒక్క రూపాయి నిధులు కూడా ప్రత్యేకంగా ఇవ్వలేదన్నారు. ప్రతి కులవృత్తులకు కూడా కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేకంగా నిధులు కేటాయించేవారు. కానీ ఏ ఒక్క సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే పిఎం సంసద్ ఖేల్ లక్ష్యం



**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రధానమంత్రి సంసద్ ఖేల్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం మార్చి 22 ఆదివారం నిర్వహిస్తున్నామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం తెలిపారు. శనివారం పట్టణంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనవరి నెలలో మొదలై ఏడు అసెంబ్లీ స్థానాల్లో అన్ని పాఠశాలలో విజయవంతంగా నిర్వహించిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఖోఖో క్రీడల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్న క్రీడాకారులకు భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాజీ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేయనున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ వేడుకలకు కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్.వర్మ,రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్, ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వన్ అంజయ్య, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు, పల్లపు దుర్గయ్య, దావునూరి అజయ్, శానగొండ మల్లికార్జున్ పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌కు అధ్యక్షుడికి తొత్తుగా మారి దళిత మహిళ సర్పంచ్‌పై పెత్తనం చెలాయిస్తున్న గ్రామ కార్యదర్శి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** దళిత ఎస్సీ మహిళ సర్పంచ్ మేడి సునిత రమణ అను నాపై డబ్బు అధికారం కులాహంకారంతో నేను సర్పంచ్‌గా గెలిచిన దగ్గరనుంచి అన్ని పనులకు అడ్డుపడుతూ అన్ని విధాలుగా అవినీతి అక్రమాలకు పాల్పడుతుంటే ప్రశ్నిస్తూ అడిగినందుకు మాదిగ ఆమె సర్పంచ్‌గా గెలిస్తే ఆమె పాలన నడవనీయమని అడుగడుగున ఉప సర్పంచ్ గ్రామ అధ్యక్షుడు, పంచాయతీ కార్యదర్శి లు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సర్పంచ్ మేడి సునిత ఆరోపించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వారి ఆగడాలకు కార్యదర్శి అండగా ఉంటూ అణిచివేత దోరణి ప్రదర్శిస్తుందన్నారు. మొన్న ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను సర్పంచ్ అకౌంట్ నెంబర్‌తో జమ కాకుండా ఉప సర్పంచ్, కార్యదర్శి గ్రామ అధ్యక్షులు స్వాహా చేశారని ఈ విషయమై ఈ నెల 11న గ్రామ సభలో వందలాది ప్రజలు ఆ విషయంపై ప్రశ్నించగా ప్రజలకు ఏమీ సమాధానం చెప్పకుండా ఉండటంతో ప్రజలందరు తిరగబడ్డారు. దీంతో గ్రామ సభను వాయిదా వేసి సంతకాలు తీసుకుంటున్న సందర్భంలో గ్రామ ఉప సర్పంచ్ చల్లమల్ల సతీష్, కార్యదర్శి గ్రామ ప్రజలు నిర్ణయించిన తీర్మాణం మినిట్స్ కాఫీలో రాయవల్సిన అంశాలను రాయకుండా మినిట్స్ కాఫిని కొట్టివేయడం జరిగిందని అన్నారు. 2వ సారి గ్రామ సభలో అన్ని విషయాలపై చర్చిద్దాం అనే చెప్పి నిర్ణయంచేసి ఆ గ్రామ సభను వాయిదా వేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బోయ శ్యాంసుందర్, మాతంగి నరేష్, మేడి నాగరాజు, గుడుగుంట్ల మనోహర్, మాతంగి భానుప్రసాద్, మేడి సాయి, ఆదర్శ, పూలే శ్యామ్, మాతంగి రమేష్, నాగరాజు, రఘు, మేడి రమణ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ

**ప్రజాపక్షం/చివ్వెంల:** ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నేరవేరుతుందని, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతు భాస్కర్‌లు అన్నారు. శనివారం మండలంలోని గుంపుల గ్రామంలో ఖాజామొయినుద్దీన్ దంపతులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన ఐదు లక్షల రూపాయల ఆర్థికసాయంతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకని గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధారావత్ వీరన్ననాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ చెన్నోజు నర్సింహచారి, కాంగ్రెస్‌పార్టీనాయకులు కాసం లింగారెడ్డి, ఆవుల నాగయ్య, పిట్ట రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల అండ



**ప్రజాపక్షం/పెన్‌పహడ్:** పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులతో పాటు గ్రామ దాతలు విశేష కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిండుగ నర్సయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు మామిడి వెంకన్న తెలిపారు. శనివారం మండల పరిధిలోని దోసపాడు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, సూర్యాపేట హెడ్ కానిస్టేబుల్ కరణం నగేష్ వర్మ, రామాంజమ్మ దంపతులు తమ స్వగృహంలో పాఠశాల ప్రగతి కోసం ఆరువేల నగదు అందజేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలనే సంకల్పంతో గత మూడు నెలల క్రితం వీరు 15వేల రూపాయలు వెచ్చించి పాఠశాల గొడలపై సైన్స్ బొమ్మలు, చిత్రాలు వేయించారు. అనంతరం దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఉద్యోగులు, యువత, కరణం నీరజ్, కందుల నిఖిత, నవీన్, ఉపాధ్యాయులు కళ్యాణ్, విప్లవ్‌కుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం 2026/27 బడ్జెట్‌పై వెంటనే స్పందించి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్లెక్ క్లబ్ అధ్యక్షులు కొండా సైదులుగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్లెస్ క్లబ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని మండి పడ్డారు. జర్నలిస్టుల సంక్షేమంపై ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సంక్షేమ నిధికి అదనంగా 100 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఆ హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. ఇళ్ల స్థలాల ప్రస్తావన లేకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోకపోవడం జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌పై స్పష్టత లేదని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల గోపాలకృష్ణ, మేకపోతుల వెంకటేశ్వర్లు, కుక్కడపు గురవయ్య, కడారు వెంకటేశ్వర్లు, వీరయ్య, వల్లపుదాసు జోష్‌గౌడ్, జగదీష్, ఎల్లావుల వెంకటేశ్వర్లు, శివ, మేకపోతుల శేఖర్, కుర్ర గోపి, లక్ష్మణ్ పాల్గొన్నారు.





## హామీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 27 నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ విమర్శించారు.శనివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు గాలికొదిలి ప్రజలను మోసం చేసిందని,కేసీఆర్ అమలు చేసిన కేవి స్ఆర్ కిట్, పింఛన్ల వంటి సంక్షేమ పథకాలను నిలిపి వేసిందని ఆరోపించారు.బీసీలకు రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయింపులు,పదవులు,కాంట్రాక్ట్ పనుల్లో న్యాయం చేయకపోవడంతో భవిష్యత్తులో బీసీలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈసమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ రావు,పెండం సదానందం,శ్రీనివాస్ రెడ్డి,బీమనబోయిన లింగరాజు,లింగారెడ్డి,కౌన్సిలర్లు పల్లె విజయ్,శివమూర్తి,దైద పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను దగా చేసిన ప్రభుత్వం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతను పూర్తిగా దగా చేసిందని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్ విమర్శించారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి,యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించేంత వరకు ప్రతి నిరుద్యోగికి రూ.4వేల భృతి ఇస్తామని చెప్పినా ప్రస్తావన చేయలేదని ఆక్షేపించారు.ప్రతి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం 67 వేల ఉద్యోగాలనే భర్తీ చేసిందని,అందులోనూ 12 వేల ఉద్యోగాలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ద్వారానే జరిగాయని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కీతవారిగూడెం చౌరస్తాలో బైక్‌పై నుండి వెళ్తున్న రేగులగడ్డ తండా సర్పంచ్ భర్త నాగేశ్వరరావు రోడ్డు దాటుతుండగా అటుగా వెళ్తున్న కారు ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అల్పాహారం పంపిణీ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణానికి చెందిన అవిరేని యాదగిరి(కానిస్టేబుల్),జ్యోతి దంపతుల కుమారుడు చందన్ జన్మదినం సందర్భంగా శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అటెండెంట్లకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్,వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహనరావు,క్లబ్ కార్యదర్శి సూర్య చంద్రరావు,కోశాధికారి అండెం వెంకన్న,డెంటిస్ట్ డాక్టర్ కందాల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## ఈ నెల 25న పెన్షనర్ల బ్లాక్ డే

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు,పెన్షనర్ల పట్ల తీవ్ర వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని పెన్షనర్ల జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పన్నాల గోపాల్ రెడ్డి విమర్శించారు.సిపిఎస్ పేరుతో ఉద్యోగులను,ఫైనాన్స్ యాక్ట్ 2025 ద్వారా పెన్షనర్లను విడదీసే ప్రయత్నం జరుగుతోందన్నారు.ఫైనాన్స్ యాక్ట్2025 ద్వారా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్ హక్కులకు తీవ్ర నష్టం కలిగించే మార్పులు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఈ చట్టాన్ని ఆర్థిక బిల్లులో చొప్పించి పార్లమెంట్‌లో ఆమోదించడం ద్వారాసెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్1972ను వెనక్కి తీసుకెళ్లే ప్రమాదం ఏర్పడిందన్నారు.పెన్షన్ అనేది దయా ధర్మం కాదు, ఉద్యోగులు తమ సేవాకాలంలో భవిష్యత్తు కోసం పొదుపు చేసిన హక్కు అనే సూత్రాన్ని ఈ నిర్ణయాలు దెబ్బతీస్తున్నాయని అన్నారు.గతంలో పోరాడి సాధించుకున్న హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.కావున, ఈ నెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులు, పెన్షనర్లకు పిలుపునిచ్చారు. ఐక్య పోరాటంతోనే ఈవిధానాలను అడ్డుకోగలమని తెలిపారు.

## మునుగోడును అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యం




**ప్రజాపక్షం/మునుగోడు :** అత్యంత వెనుకబాటు ఉన్న నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న కృషిని చూసి కండ్లుండి చూడలేని స్థితిలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తోటి నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మండిపడ్డారు.శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలపైనా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ యొక్క దూరదృష్టికి ప్రతిరూపమే బ్రాహ్మణ వెల్లంల నీటిపారుదల ప్రాజెక్టు అని అన్నారు.10 సంవత్సరాల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ఊసే ఎత లేదని ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రాహ్మణవెల్లిన ప్రాజెక్టును పూర్తి చేసి నీరందిస్తుంటే.పరిజ్ఞానం లేని కొంతమంది నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈసమావేశంలో సర్పంచులు రామలింగయ్య,జాల జగన్, దాసరి గోవర్ధన్, బాబు,గోపగోని పాపయ్య,కదిరి లింగయ్య,ఖమ్మం పార్టీ జ్యోతి వెంకటేశ్వర్లు,జక్కలి రేణుక మహేష్,మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు జాల వెంకన్న, నడుంపల్లి యాదగిరి,మిర్యాల వెంకన్న,మాధగోని రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

## గౌరు కవితకు మిద్దెతోట పురస్కారం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రకృతి వ్యవసాయం, ఇంటి పంటల సాగులో విశేష కృషి చేస్తున్న వారికి అందించే అత్యున్నత పురస్కారం ఈ ఏడాది నల్లగొండ జిల్లాను వరించింది.రైతునేస్తం ఫౌండేషన్ దశమ వార్షికోత్సవం సందర్భంగా ప్రకటించిన తుమ్మేటి రఘోత్తమరెడ్డి రైతునేస్తం మిద్దెతోట పురస్కారం2025 కు నల్లగొండ కు చెందిన గౌరు కవిత ఎంపికయ్యారు.రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కొర్నెపాడులోని రైతు శిక్షణ కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,ప్రత్తిపాడు ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు (రిటైర్డ్ ఐఏఎస్), ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఈసత్కారం అందజేశారు. గత ఐదేళ్లుగా మిద్దెతోట సాగు చేస్తూ, సేంద్రియ పద్ధతిలో కూరగాయలు,పండ్లు పండిస్తూ.పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు గాను రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన 30 మందిలో గౌరు కవిత ఒకరిగా నిలిచారు. కాగా గౌరు కవిత భర్త గౌరు శ్రీనివాస్ భారతీయ జీవిత బీమా నల్లగొండ బ్రాంచ్ 2లో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు గౌరు శ్రీనివాస్ కవిత దంపతులను అభినందించి, ఘనంగా సన్మానించారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుకెళ్లాలని నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం ఐవీఎఫ్ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధులకు సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వ్యాపార పరంగా ఎదగాలన్నారు. ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీను మాట్లాడుతూ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఎంబిబిఎస్,ఐఏఎస్,ఐపిఎస్ చదువుకునే ఆర్యవైశ్య పేద విద్యార్థులకు లక్ష రూపాయలు చొప్పున సాయం అందించామని చెప్పారు.ఐ విఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను నూతన ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను సన్మానించి వారిని గౌరవించడం ఐవిఎఫ్ సంప్రదాయమన్నారు. ఈకార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమిరిశెట్టి రమ,చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత,48 వ వార్డు డివిజన్ కార్పొరేటర్ యమ కవిత దయాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాసు,సౌత్ సెంట్రల్ ఇన్చార్జి స్వప్న,చందా భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.






## ముత్యాలమ్మ గుడికి బోరు సదుపాయం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో ఏకగ్రీవం అయిన నూతన సర్పంచ్ పందుల వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ గుడి వద్ద శనివారం బోరు వేయించి నీటి సౌకర్యాన్ని కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ వెంకటయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రజలు తన మీద నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు చిన్నఅడిశర్లపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ఎప్పటికప్పుడు అధికారులు, వార్డు సభ్యులను సమన్వయం చేసుకొని ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం జ్యోతి రవి, వార్డు సభ్యులు కూర దేవేందర్, ఇమ్మడి అంజయ్య, వస్కుల కృష్ణ, కూర సాలయ్య, కూర రాంబాబు, కూర శ్రీనయ్య పాల్గొన్నారు.

## ఎకనామిక్స్ ఫలితాల్లో ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం విద్యార్థుల అద్భుత ప్రతిభ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** టిజిఎస్ఈటి పరీక్షల ఫలితాలు శుక్రవారం విడుదల కాగా,ఎంవిఎన్విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.ఎకనామిక్స్ విభాగంలో మొత్తం 16 మంది విద్యార్థులు సెట్ అర్హత సాధించినట్లు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ , ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య తెలిపారు.ఇదే సందర్భంలో ఫిబ్రవరి నెలలో ప్రకటించిన నెట్ ఎకనామిక్స్ ఫలితాల్లో 5మంది విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హతను,10 మంది పీహెచ్‌డీ అర్హతను సాధించినట్లు పేర్కొన్నారు.ఈ విధంగా మొత్తం 31 మంది విద్యార్థులు నెట్,సెట్ అర్హతలు సాధించడం ఫోరమ్ నిరంతర కృషికి నిదర్శనమని ఆయన అన్నారు. గత నాలుగు నెలలపాటు ఆన్‌లైన్‌లో జూమ్ ద్వారా తరగతులు నిర్వహించడం,అలాగే వెబ్‌సైట్ ద్వారా సిబిటి పరీక్షలు నిర్వహించడం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన వివరించారు.

## హామీలు అమలు చేయాలి

### లేదంటే గాంధీ భవన్ ముట్టడిస్తాం

**ప్రజాపక్షం/నాంపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 శాతం జనాభా ఉన్న యాదవులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మేకల వెంకటేష్ యాదవ్ విమర్శించారు.శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు యాదవ కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్ల నిధులు కేటాయించడం,రాష్ట్ర గొర్రెలుమేకల కార్పొరేషన్ చైర్మన్ పదవి,మంత్రి పదవి ఇవ్వడం,కోకాపేటలో యాదవ భవన్ నిర్మాణం వంటి హామీలు ఇచ్చినప్పటికీ,మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఈ విషయంపై ఎన్నిసార్లు ప్రతినిధి వర్గాలు ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినా స్పందన లభించలేదని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్పష్టమైన ప్రకటన చేయాలని,లేదంటే యాదవ హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులు గాంధీ భవన్ వద్ద నిరాహార దీక్ష చేపట్టడంతో పాటు,ముట్టడికి దిగుతామని తెలిపారు.

## కాశమ్మ మృతి పార్టీకి తీరనిలోటు



**ప్రజాపక్షం/అర్వపల్లి:** ఎల్లంల కాశమ్మ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు లు అన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన కాశమ్మ గత రాత్రి అనారోగ్యంతోమృతి చెందారు. పార్టీ నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వజ్జ శ్రీనివాస్, నాగారం, దేవరకొండ యాదగిరి, కొమ్ము విజయ్, నిమ్మన కోటి డబ్బులు రాజయ్య, బీరవోలు వీరారెడ్డి, బొల్లం గోపయ్య, బొల్లం జానయ్య, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి









**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ముస్లీం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు అన్నారు. శనివారం పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ, అవంతీపురం ఈద్గాల వద్ద ముస్లీం సోదరులను కలిసి వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మైనార్టీల సమగ్ర అభివృద్ధికి బీఆర్ఎస్ పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థ అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని బంగారుగడ్డ, అవంతీపురం ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హమీద్‌షేక్, మగ్దుంపాషా, షోయబ్, ఇలియాజ్, ఇమ్రాన్, ఫణికుమార్, సలీం, గయాజ్, శ్రవణ్, జానిపాషా తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/పెన్‌పహడ్:** మండల కేంద్రంలోని ఈద్గా వద్ద శనివారం ముస్లీం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఈద్గా వద్ద ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్** : మండల కేంద్రంలో చాడలో ఈద్గాలలో శనివారం(ఈద్‌ఉల్‌ఫితర్)రంజాన్ పండుగ వేడుకలను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. రంజాన్ వేడుకలలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ బురాన్, మహమూద్, పాష, యూసూప్, ఉస్సేన్, బురాన్, ఆబిద్, అఫ్జల్, జహంగీర్, గౌస్, ఖలీల్, అన్వర్, సుభాని పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/నకిరేకల్** : పవిత్ర రంజాన్ మాసం ప్రేమ,సహనం,సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పట్టణంలోని మసీదు వద్ద,ఇస్లాంపూరం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఇఫ్తార్ విందులు,రంజాన్ తోఫా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో నెంబర్ చామల శ్రీనివాస్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,పన్నల రాఘవ రెడ్డి,లింగాల వెంకన్న,కౌన్సిలర్స్ గాజుల సుకన్య,ఘర్షకోటి సైదులు,మంగినపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నకిరేకల్ నియోజకవర్గంలోని పలు మసీదుల వద్ద ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగాడపు నవీన్ రావు,నాయకులు రాచకొండ వెంకన్న గౌడ్ పల్లె విజయ్ పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో**:ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్ ) సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండలం కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్,మండల కమిటీ సభ్యులు కృష్ణ పాల్గొన్నారు.

**దైద రవీందర్ ఆధ్వర్యంలో**: ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్) సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుభాకాంక్షలు దైద రవీందర్ తెలిపారు.



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎస్‌కె చాంద్ు నివాసం వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి అల్లా ఆశీస్సులు ముస్లిం సోదరులందరికీ ఉండాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, పల్లివాడ ఇంద్రపాలనగరం సర్పంచులు కంభం పాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పట్టణ కేంద్రంలో శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఖురాన్ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక నమాజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ ఖాసీఫ్, అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, మహమ్మద్ షరీఫ్, సయ్యద్ సాధక్, మహమ్మద్ అరీ పుల్లా, జహంగీర్, ఉమర్, అజ్జు, సయ్యద్ ఏజాస్, అబ్బాస్, అన్వర్, అబ్దుల్ రహీం, నదీమ్, జమీల్, హైమద్, షేక్ జహంగీర్, వహీద్, మోహిన్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి**; మండల వ్యాప్తంగా శనివారం ముస్లీం సోదరులు భక్తి శ్రద్దలతో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ అజ్మీరా రమేష్ బందోబస్తు నిర్వహించారు.

**ప్రజాపక్షం/భువనగిరి :** రంజాన్ పండుగ సందర్భంగా శనివారం భువనగిరి పట్టణంలోని స్థానిక ఎంఎ రహీం నివాసంలో మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ముస్లిం సోదరాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ సాజిద్, ఎండీ ముయిన్, ఎండీ ముజిబ్ దోప్ప వెంకటేష్, నేహాల్, సైఫ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** రంజాన్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు కన్నుల పండుగగా జరుపుకున్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టి నెలవంక కనిపించిన మరుసటి రోజు అయినా శనివారం రంజాన్ పండుగను జరుపుకున్నారు.మండలంలోని వివిధ గ్రామాలలో ఈ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.హాలియాలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, ఇబ్రహీంపేట సర్పంచ్ ఎడవల్లి వంశీ కృష్ణారెడ్డి,మజహార్ మహమ్మద్,అన్వర్,బాబుద్దీన్,మహమ్మద్ అక్బర్, మహమ్మద్ అన్వర్,మహమ్మద్ అంజాద్ ఖాన్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి పట్టణంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద గల ఈద్గాలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ తంగేళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ గ్రంథాలయం సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, ఎంఆర్ఓ జగన్, మున్సిపల్ కమిషనర్ రామలింగం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ముస్లిం సోదరులు జాతీయ రహదారి ప్రక్కన గల ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగాల్ రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్, గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఒకరినొకరు అలైబోలై తీసుకున్నారు.



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** రంజాన్ పండుగ సందర్భంగా నగరంలోని పలు ముస్లిం సోదరుల నివాసాలకు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి వెళ్లి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కంచర్లను సాదరపూర్వకంగా ఆహ్వానించి స్వీట్లు తినిపించారు.రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైది రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు భువనగిరి దేవేందర్,మున్సిపల్ ఫ్లోర్ మాజీ లీడర్ అభిమన్యు శ్రీనివాస్,సయ్యద్ జాఫర్,కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్,పెరిక యాదయ్య ఉన్నారు.



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** రంజాన్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ముస్లీంల ఈద్గా దగ్గర సర్పంచ్ పాలకి సురేష్ శనివారం వెళ్లి ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పత్తిపాక వెంకటేశ్వర్లు, సుంకరి మల్లేష్, మైనార్టీ నాయకులు షేక్ ఖలీల్ అహ్మద్, షఫి, నజీర్, ఇమామ్, రెహమాన్, రసూల్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని లింగగిరి బైపాస్ రోడ్డు వెంట ఉన్న ఈద్గాలో ముస్లీం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ నెల ముగింపును పురష్కరించుకుని ముస్లీంలు బారీ సంఖ్యలో ఈద్గాకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి అజీజ్‌పాషా, ఎస్‌కె మన్సూర్‌అలీ, బిక్కన్‌సాబ్, అబ్దుల్ మజీద్, బాజీ, షఫి, గౌస్, ఖాన్ అష్రప్, జానీ, రహీం, ఖాదర్‌సాబ్ పాల్గొన్నారు.

